EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4 PM

www.suryaa.com

మంగళవారం

23 జులై 2024

పేజీలు: 02






## ఇండియాతో టీ20 సిరీస్..
# శ్రీలంక టీమ్ ఇదే

భారత్‌తో జరగనున్న టీ20 సిరీస్ కోసం శ్రీలంక జట్టును ప్రకటించింది. చరిత్ అసలంక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

టీమ్: చరిత్ అసలంక (కెప్టెన్) పాతుమ్ నిస్సాంక, కుశాల్ జెనిత్ పెరెరా, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్, దినేశ్ చండీమల్, కమిందు మెండిస్, దసున్ షనక, వనిందు హసరంగ, దునిత్ వెల్లలాగే, మహేశ్ తీక్షణ, చమిందు విక్రమసింఘే, పతిరణ, నువాన్ తుషార, దుష్మంత చమీర, బినుర ఫెర్నాండో.

## రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా ద్రవిడ్?

టీమ్ఇండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు కోచ్‌గా పనిచేసే అవకాశముంది. దీనిపై ఆయనతో రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం సంప్రదింపులు జరిపినట్లు TOI పేర్కొంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన ఉండొచ్చని తెలిపింది. ద్రవిడ్ గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా(2012, 2013), మెంటార్‌గా (2014, 2015) సేవలు అందించారు. ద్రవిడ్ కోచ్‌గా వస్తే టీమ్ డైరెక్టర్‌గా ఉన్న సంగక్కరను కొనసాగిస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది.



## ఒలింపిక్స్ గోల్డ్ మెడల్‌లో
# బంగారమెంతటే?

ఒలింపిక్స్‌లో విజేతలకు అందజేసే గోల్డ్ మెడల్‌ను పూర్తిగా బంగారంతో చేయరు. దీనిని వెండితో రూపొందించి, పైన బంగారు పూత పోస్తారు. మెడల్‌లో 92.5% వెండి ఉంటుంది. 6 గ్రాముల బంగారాన్ని వాడుతారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం విలువ ₹62,000-₹71,000 ఉంటుంది. పూర్తిగా వెండితో చేసే రజత పతకం వాల్యూ సుమారు ₹37,000 ఉంటుంది. కాంస్య పతకాన్ని 95% రాగి, 5%జింక్‌తో చేస్తారు. దీని తయారీ విలువ ₹500.

### మోడీ 3.0 సర్కార్ తొలి బడ్జెట్

# కొత్త పథకాలు..
# వేతన జీవులకు ఊరట

2014 నుంచి మోదీ సర్కారుకు
**ఇది 13వ బడ్జెట్..**
ఆర్థికమంత్రిగా ఏడోసారి
నిర్మలాసీతారామన్‌బడ్జెట్
2047కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యానికి తగినట్లు బడ్జెట్



*ఎన్నో ఆశలు, భారీ అంచనాల మధ్య కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 11.04 గంటలకు బడ్జెట్ ప్రసంగం ప్రారంభ మై.. దాదాపు 12.30 వరకు కొనసాగింది.. వికసిత్ భారత్ లక్ష్యమంటున్న ఎన్డీయే సర్కార్.. యూనియన్ బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు ప్రకటించింది.. ఆర్థికరంగానికి ఊతమిచ్చేలా బడ్జెట్ ను ప్రవేశపెట్టింది.. కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు గా ప్రకటించింది.. మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు, పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు, ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేసింది.. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా వేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2024-25 వార్షి క బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఉపాధి కల్పన, రైతులు, యువత, మహిళలు, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెట్టామని తెలిపారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం తర్వాత సభను స్పీకర్ ఓంబిర్లా బుధవారానికి వాయిదా వేశారు.*



## తగ్గనున్న ధరలు..

- మొబైల్ ఫోన్లు, ఛార్జర్లను తక్కువ ధరకు అందజేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు.
- చేపలు తక్కువ ధరకే లభిస్తాయన్నారు. తోలుతో చేసిన సామాగ్రి ధరలు తగ్గుతాయన్నారు. బంగారం, వెండితో చేసిన ఆభరణాల ధరలు తగ్గనున్నట్లు బడ్జెట్‌లో తెలిపారు.

**తక్కువ ధరకు మందులు..**

కస్టమ్ డ్యూటీ ఫ్రీగా మూడు రకాల ఔషధాలు. తక్కువ ధరకు లభించనున్న మూడు రకాల ఔషధాలు

**నెలకు రూ.5వేల భృతి..**


- ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద శిక్షణకు ఎంపికైన విద్యార్థులకు రూ. నెలవారీ భత్యం రూ. 5,000 ఇవ్వనున్నట్లు ప్రకటన
- అస్సాంలో వరద నియంత్రణ కార్యకలాపాలకు, బీహార్‌లోని కోసికి కేంద్రం నుంచి ఆర్థిక సహాయం

**ఇంధన భద్రత, పరివర్తన కోసం కొత్త పాలసీ**

- పీఎం ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటి కుటుంబాలకు ఇళ్లు
- పట్టణాల్లో గృహ నిర్మాణాలను ప్రోత్సహించేందుకు వడ్డీ రాయితీ పథకం అమలు

**బీహార్ కోసం..**

బీహార్‌కు కేంద్రం ప్రత్యేక నిధులను కేటాయించింది. కాశీ విశ్వనాథుడి తరహాలో విష్ణుపాద దేవాలయం, మహాబోధి ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.



## బడ్జెట్‌లో కీలక అంశాలు..

- మహిళలు, బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్లకు పైగా నిధుల కేటాయింపు
- పారిశ్రమలలో పనిచేసే కార్మికుల కోసం రెంటల్ సిస్టమ్‌లో డార్మిటరీ వసతి సౌకర్యం
- ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకారం జిల్లాలకు వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే ప్యాకేజీ
- బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లు కేటాయింపు
- పీపీపీ పద్ధతిలో బీహార్ అబివృద్ధికి ఆర్థిక సహాయం
- బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు
- 5 రాష్ట్రాల్లో కొత్త కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ
- బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకం.

## బడ్జెట్ మొత్తం ఎంతంటే..

| కేంద్ర బడ్జెట్ పరిమాణం | మొత్తం ఆదాయం |
|---|---|
| రూ.48.21 లక్షల కోట్లు | రూ.32.07 లక్షల కోట్లు |
| **పన్ను ఆదాయం** | **ద్రవ్యలోటు** |
| రూ.28.83 లక్షల కోట్లు | 4.9 శాతంగా (అంచనా) |

**అప్పులు, పన్నేతర ఆదాయాలు**
రూ.16 లక్షల కోట్లు (అంచనా)

- ఈశాన్య రాష్ట్రాల్లో వందకు పైగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖలు ఏర్పాటు
- బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి పూర్వోదయ పథకం అమలు
- దేశ సమగ్రాభివృద్ధికి జాతీయ సహకార విధానం
- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయింపు
- ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు

## బడ్జెట్‌లో కీలక ప్రకటనలు..

నేరుగా ఇ-వోచర్లను అందజేయడం ద్వారా మొత్తం రుణంపైమూడు శాతం వడ్డీ రాయితీ.

- అమృత్‌సర్-కోల్‌కతా ఇండస్ట్రియల్ కారిడార్‌లో, బీహార్‌లోని గయాలో పారిశ్రామిక అభివృద్ధికి పూర్తి సహకారం
- రూ.26వేల కోట్ల వ్యయంతో రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు
- ఈపీఎఫ్ఓలో రిజిస్టర్ చేసుకున్న లక్ష కంటే తక్కువ జీతం ఉన్న మొదటి సారి ఉద్యోగులకు 3 వాయిదాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ కింద ఒక నెల జీతంలో రూ. 15,000 వరకు ఇవ్వనున్నట్లు ప్రకటన

### ఉన్నత విద్య కోసం రుణాలు..



- ప్రతి సంవత్సరం 25వేల మంది విద్యార్థులకు సహాయం చేయడానికి మోడల్ స్కిల్ లోన్ స్కీమ్‌ను ప్రతిపాదిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.
- ఈ-వోచర్ ద్వారా 10 లక్షల వరకు రుణ సౌకర్యం అందిస్తామని.. ప్రతి సంవత్సరం, దేశీయ సంస్థల్లో ఉన్నత విద్య కోసం లక్ష మంది విద్యార్థులకు 3శాతం వార్షిక వడ్డీతో నేరుగా రూ.10 లక్షల రుణం ఇస్తామన్నారు.

**స్కిల్ డెవలప్‌మెంట్‌పై..**

ఈ బడ్జెట్‌లో ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, ఎంఎస్ఎంఇ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఆర్థిక మంత్రి సీతారామన్ తెలిపారు. 2 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో 5 సంవత్సరాల కాలంలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

### ఏపీ, బీహార్‌కు వరాలు..

బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బీహార్‌లకు ప్రభుత్వం భారీగా వరాలు ప్రకటించింది. ఏపీకిరూ.50 వేల కోట్లు అదనంగా ఇస్తామని ప్రకటించగా.. బీహార్‌లో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మిస్తామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

**9 ప్రాధాన్యతలపై దృష్టి..**

- వాతావరణానికి అనుకూలమైన విత్తనాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పరిశోధనలపై దృష్టిపెట్టిందని కేంద్ర ఆర్థిక మంత్రి తెలిపారు.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీతారామన్ తెలిపారు.
- రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయం కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రోత్సాహం
- కూరగాయల ఉత్పత్తి పెంచేందుకు క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామన్నారు.

ప్రధానమంత్రి ప్యాకేజీలో భాగంగా ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకాల కోసం మూడు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్..
# అమరావతికి రూ. 15 వేల కోట్లు

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహకారం అందిచనున్నట్లు తెలిపారు. 2024-25 బడ్జెట్‌లో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల రూపాయిల నిధులు కేటాయించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సహాయం చేస్తామన్నారు. అలాగే, పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు ఇస్తామన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడర్ అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు చెప్పారు. విభజన చట్టంలో పొందుపర్చినట్లు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తామరు. రాయలసీమ, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు.

### కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి వరాల జల్లు..

- ఏపీ విభజన చట్టం అమలుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నాం.
- ఏపీకి రాజధాని నిర్మాణం అవసరం అని నమ్ముతున్నారు.
- ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం చేయాలని కేంద్రం నిర్ణయించింది.
- అమరావతి నిర్మాణంలో వివిధ ఏజెన్సీల ద్వారా అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది.
- ఈ ఏడాది రూ.15వేల కోట్ల ప్రత్యేక ఆర్థికసాయాన్ని ఏపీకి ప్రకటించిన కేంద్రం.
- ఈ సాయం రానున్న సంవత్సరాల్లో కూడా కొనసాగుతుందని ప్రకటించిన నిర్మలా సీతారామన్.
- పోలవరం నిర్మాణానికి హామీ ఇచ్చిన కేంద్రం.
- వీలైనంత త్వరగా పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని బడ్జెట్‌లో హామీ ఇచ్చిన నిర్మలా సీతారామన్.
- పోలవరం ఏపీ జీవనాడిగా పేర్కొన్న నిర్మలా



సీతారామన్.

- ఆహార భద్రతకు కూడా పోలవరం నిర్మాణం ఎంతో అవసరమన్న నిర్మలా సీతారామన్.
- పారిశ్రామిక కారిడార్‌ల అభివద్ధికి ప్రాజెక్టులను ప్రకటించిన నిర్మలా సీతారామన్.
- విశాఖ-చెన్నయ్, హైదరాబాద్-బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌లను ప్రకటించిన నిర్మల.
- ఏపీలో నాలుగు రంగాల్లో కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం.
- నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు దశలవారీగా నిధులు కేటాయిస్తామన్న నిర్మల సీతారామన్.
- రాయలసీమ, ప్రకాశం, కోస్తా ఆంధ్రలలో వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# మోడీ 3.0 సర్కార్ తొలి బడ్జెట్

## కీలక అంశాలు ఇవే..!

- మధ్యంతర బడ్జెట్‌లో పేర్కొన్నట్లుగా, పేదలు, మహిళలు, యువత, రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.
- రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ ప్రధాన పంటలన్నింటికీ కనీస మద్దతు ధరలను ప్రకటించామన్నారు.
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పొడిగింపు ద్వారా 80 కోట్ల మందికి పైగా ప్రయోజనం పొందారన్నారు.
- పీఎం గరీభ్ కళ్యాణ్ యోజన పొడిగింపు
- ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనను 5 సంవత్సరాలు పొడిగించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

**ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం..**

- దేశంలో ద్రవ్యోల్బణం రేటు దాదాపు 4 శాతంగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలకు విశ్వాసం ఉందని చెప్పారు.

**యూత్‌కు గుడ్ న్యూస్..**

- ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.
- తమ ప్రభుత్వంలో దేశ వృద్ధి రేటు ఆశాజనకంగా ఉందన్నారు.
- మోదీ ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, పేద ప్రజలపై ప్రత్యేక దృష్టిసారిస్తుందన్నారు.
- రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పంటలకు కనీస మద్దతు ధర పెంచినట్లు తెలిపారు.

## బడ్జెట్ వేళ తెలుపు రంగులో చీరలో కనిపించిన నిర్మలమ్మ..



ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాదు.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది.దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా, హుందాతనాన్ని ద్విగుణీకృతం చేసేలా ఆమె ఎంచుకునే చీరలంటే ఎంతోమంది మహిళలకు ఆసక్తి. చేనేత చీరలంటే మక్కువ చూపించే నిర్మలమ్మ ఈసారి కూడా హ్యాండ్లూమ్ శారీనే ఎంచుకున్నారు. తెలుపు రంగు, బంగారు మోటిఫ్‌లతో ఉన్న మెజెంటా బోర్డర్ కలగలిపిన సిల్క్ చీరలో ఆమె కన్పించారు.2019లో తొలిసారి ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ.. అప్పటినుంచి ఏటా బడ్జెట్ రోజున తాను ధరించే చీరల విషయంలో ఏదో ఒక ప్రత్యేకత ఉండేలా చూసుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ సమయంలో కాంతా చీరలో కళగా కన్పించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ప్రతీకగా 'రామా బ్లూ' రంగు చీర ధరించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీరపై గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీ ఉంది.

2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్‌లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు.

2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు. ఇది ఆమె నిరాడంబరతకు నిదర్శమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు.

2021లో ఎరుపు-గోధుమ రంగు కలగలిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు.

2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే 'ఆస్పిరేషనల్ ఇండియా' థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు.

2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బడ్జెట్ పత్రాలు తెచ్చే సూట్‌కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకువచ్చారు.

## చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ



- వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
- భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
- వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
- భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
- రూ.26 వేల కోట్లుతో బిహార్‌లో నూతన హైవేలు, వంతెనల నిర్మాణం

## బడ్జెట్ ప్రభావంతో ధరలు పెరిగే, తగ్గే వస్తువులు ఇవే!

కేంద్ర బడ్జెట్ 2024-25ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించారు. రికార్డు స్థాయిలో సీతారామన్ వరసగా ఏడవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.48.21 లక్షల కోట్లు బడ్జెట్‌ను ప్రకటించారు. కాగా బడ్జెట్ ప్రకటనల్లో భాగంగా క్యాన్సర్ ఔషధాలు, మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ సుంకాన్ని భారీగా తగ్గిస్తున్నట్లు సీతారామన్ ప్రకటించారు. దీంతో రిటైల్ మార్కెట్‌లో వీటి ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. దిగుమతి చేసుకునే బంగారం, వెండి, తోలుతో తయారు చేసిన వస్తువులు, సముద్రపు ఆహార పదార్థాలు కూడా చౌకగా మారనున్నాయి. కేంద్ర ప్రభుత్వం మరో 3 క్యాన్సర్ ఔషదాలను కూడా కస్టమ్స్ సుంకం నుంచి మినహాయింపు ఇస్తోందని సీతారామన్ చెప్పారు. ఇక మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, ఇతర మొబైల్ విడిభాగాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గిస్తున్నట్లు తెలిపారు.

**బంగారం దిగుమతులపై సుంకం 6 శాతానికి తగ్గింపు..**

బంగారం కొనుగోలుదారులకు బడ్జెట్ 2024-25లో కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. బంగారం, వెండిలపై దిగుమతి సుంకాలను 6 శాతానికి తగ్గించారు. దీంతో ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ఇక సుంకం తగ్గింపు నిర్ణయం స్మగ్లింగ్‌ను అరికట్టడంలోనూ దోహదపడుతుందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రకటనతో దేశీయంగా బంగారానికి రిటైల్ డిమాండ్ పెరుగుతుందనే అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద బులియన్ మార్కెట్‌గా భారత్ ఉంది. భారత్ విపరీతమైన డిమాండ్ ఉండే బంగారం, వెండి ధరలు ఈ ఏడాది రికార్డు గరిష్ఠ స్థాయికి పెరిగిన విషయం తెలిసిందే. ఈ పరిణామం భారత వాణిజ్య లోటును పెంచుతోంది. అంతేకాకుండా రూపాయి బలహీన పడడానికి కారణం కూడా అవుతోందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ధరలు పెరగనున్న వస్తువుల ఇవే..**

అమ్మోనియం నైట్రేట్‌పై 10 శాతం, బయోడిగ్రేడబుల్ సాధ్యంకాని ప్లాస్టిక్‌పై 25 శాతం మేర కస్టమ్స్ సుంకాన్ని పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు టెలికం పరికరాలు కూడా పెరగనున్నాయి.



## బడ్జెట్‌కు 35 నిమిషాల ముందు రూ.19వేల కోట్లు నష్టపోయిన ముఖేష్ అంబానీ

బడ్జెట్ ప్రకటనకు ముందు దేశంలోని అతిపెద్ద కంపెనీల షేర్లు పతనం ప్రారంభమయ్యాయి. బడ్జెట్ ప్రకటనకు ముందే ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.19,000 కోట్లకు పైగా నష్టాన్ని చవిచూసింది. సెన్సెక్స్ వరుసగా రెండో రోజు పతనమవుతోంది. కంపెనీ షేర్లు రూ.3000 దిగువన ట్రేడవుతున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సోమవారం లాగా భారీ పతనాన్ని చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఒకరోజు క్రితం రిలయన్స్ షేర్లు మూడున్నర శాతం పతనంతో ముగియగా, కంపెనీ వాల్యుయేషన్ రూ.73 వేల కోట్లకు పైగా క్షీణించింది. బడ్జెట్‌కు కొద్ది నిమిషాల ముందు, స్టాక్ మార్కెట్‌లో దేశంలోని అతిపెద్ద కంపెనీ షేర్లలో క్షీణత ఉంది. కంపెనీ షేర్లు 0.90 శాతం అంటే రూ.26.85 పతనంతో రూ.2975.20 వద్ద ట్రేడవుతున్నాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు కూడా రోజు దిగువ స్థాయి రూ.2,973కి చేరాయి. అయితే, కంపెనీ షేర్లు ఉదయం రూ.3004.95తో సానుకూల ఫ్లాట్ నోట్‌తో ప్రారంభమయ్యాయి. ఒకరోజు క్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో 3.50 శాతం క్షీణత కనిపించింది. ఆ తర్వాత కంపెనీ షేర్లు రూ.3001.10 వద్ద ముగిశాయి.ఇక కంపెనీ వాల్యుయేషన్ పరంగా బడ్జెట్ ప్రారంభానికి 35 నిమిషాల ముందు రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.19 వేల కోట్లకు పైగా నష్టాన్ని చవిచూసింది. ఒకరోజు క్రితం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ విలువ రూ.20,30,488.32 కోట్లు. జూలై 23న కంపెనీ షేర్లు రోజు కనిష్ట స్థాయి రూ.2,973కి చేరుకోగా, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.20,11,476.38 కోట్లకు చేరుకుంది. అంటే బడ్జెట్‌కు 35 నిమిషాల ముందు కంపెనీ వాల్యుయేషన్ రూ.19,011.94 కోట్ల నష్టాన్ని చవిచూసింది. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన లక్షల మంది పెట్టుబడిదారులు వరుసగా రెండో రోజు కూడా భారీ నష్టాలను చవిచూశారు. దీన్ని ఒక ఉదాహరణతో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. ఒక ఇన్వెస్టర్ రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన 10 వేల షేర్లను కలిగి ఉంటే, ఒక్కో షేరుకు రూ.28.1 పతనంతో రూ.2.81 లక్షల నష్టం వచ్చింది. ఇది చిన్న నష్టం అని చెప్పలేం. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో పెద్ద క్షీణత కనిపించవచ్చని నిపుణుల అభిప్రాయం పడుతున్నారు.

## స్మితా సబర్వాల్ కామెంట్స్‌పై మంత్రి సీతక్క సీరియస్



ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ ఎక్స్ వేదికగా పెడుతున్న పోస్టులు దేశవ్యాప్తంగానే సంచలనంగా మారాయి. దివ్యాంగుల గురించి ఆమె చేసిన వ్యాఖ్యలను చాలా వరకు తప్పబడుతున్నారు. కొందరు మాత్రం ఆవిడ చెప్పింది కరెక్టే కదా అంటూ కామెంట్ చేస్తున్నారు. తాజాగా స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. సీరియస్ అయ్యారు. అంగవైకల్యం కంటే బుద్ధి వైకల్యం చాలా ప్రమాదకరమంటూ వ్యాఖ్యానించారు మంత్రి సీతక్క. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దివ్యాంగుల కోటా కామెంట్లను తప్పబట్టారు. మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మంత్రి సీతక్క ఈ వ్యాఖ్యలు చేశారు. అంగవైకల్యం కంటే బుద్ధి వైకల్యం ప్రమాదకరమని మంత్రి సీతక్క అన్నారు. అంతా అవగాహన ఉందని మాట్లాడేవారు.. ఇతరుల అభిప్రాయాలను గుర్తించకపోవడం ఏమాత్రం సరికాదని చెప్పారు. అది వాళ్ల మానసిక వైకల్యమని అన్నారు. ఐపీఎస్‌కు ఫిజికల్ ఫిట్‌నెస్ అవసరం.. పోలీసులకు కలెక్టర్లకు తేడా తెలియదా అంటూ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఒక అదికారిణిగా ఉండి స్మితా సబర్వాల్ అలా మాట్లాడటం తప్పు అన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని చెప్పారు. అయితే.. సుదరు అధికారిణి కామెంట్స్‌ను తాను సీఎం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సీతక్క తెలిపారు. కాగా.. స్మితా సబర్వాల్ ఆమె చేసిన కామెంట్స్‌ను సమర్ధించుకున్న విషయం తెలిసిందే. దానికి వివరణ కూడా ఇచ్చారు. ఎవరినీ కించపర్చాలనేది తన ఉద్దేశం కాదన్నారు. తన మాటలకు కట్టుబడి ఉన్నానన్నారు. దాంతో.. దివ్యాంగుల కోటాపై ఆమె చేసిన వ్యాఖ్యలపై మరింత దుమారం రేగుతోంది. నెటిజన్లతో పాటు ప్రజాప్రతినిధులు కూడా స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను తప్పబడుతున్నారు.

## తెలంగాణకు ఈ బడ్జెట్‌లో ఇచ్చింది గుండు సున్నా



కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ బడ్జెట్‌లాగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. “ఏపీకి ఇచ్చిన దానిపై మాకు బాధ లేదు, అసూయ లేదు” అని అన్నారు. ఏపీ పునర్విభజన చట్టంలో ఏపీతో పాటు తెలంగాణ కూడా ఉందని గుర్తుచేశారు. బీజేపీకి గతంలో తెలంగాణలో నలుగురు ఎంపీలు ఉంటే ఇప్పుడు ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు సాధించింది ఏమీ లేదని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై ఉలుకు పలుకు లేదన్నారు. పారిశ్రామిక కారిడార్ స్పందన లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి చాలా మంది మంత్రులను కలిసినా తెలంగాణకు మిగిలింది శూన్యమే అని అన్నారు. తెలంగాణకు ఈ బడ్జెట్‌లో ఇచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 16 స్థానాల్లో ఎనిమిది కాంగ్రెస్, ఎనిమిది బీజేపీ గెలిచిందన్నారు. ఏపీలో 16 మంది ఎంపీలతో కేంద్రాన్ని శాసిస్తున్నారని తెలిపారు.

## కీలకమైన సమయంలో వారు మన మధ్య లేకపోవడం బాధాకరం



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఇవాళ ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాయన్న అత్యంత సామాన్య కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు చేసిన ఆయన ప్రజా జీవితంలోనే మరణించారన్నారు. సాయన్న వారసురాలిగా కుమారి లాస్య నందితను ప్రజలు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారన్నారు. కానీ ప్రమాదవశాత్తు లాస్య మరణించడం బాధాకరమన్నారు.సాయన్న మృదుస్వభావి.. రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి ఉండేవారని రేవంత్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో కలపాలన్నది సాయన్న కోరిక అని.. దురదృష్టవశాత్తు అది నెరవేరే సమయానికి ఆయన మన మధ్య లేరని పేర్కొన్నారు. లాస్య బతికి ఉన్నా ఆయన సంతోషించి ఉండేవారన్నారు.